అరుణతార

కథలు సంకలనం: 19

# ఫ్యూచర్

మరికొన్ని కథలు • 1994-96



తొలి ప్రచురణ : సెప్టెంబరు, 2016

ముఖచిత్రం : రాజు ఈపూరి

ప్రచురణ
**చరిత**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9866559867

ప్రతులకు
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
ఫోన్ : 040-24652387
అనేక బుక్ స్టాల్, విజయవాడ.
ఫోన్ : 8977493465

***వెల రూ. 30/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | తగువులు | - సువర్ణముఖి | 7 |
| 2. | సీతమ్మ | - ఉదయమిత్ర | 23 |
| 3. | ఫ్యూచర్ | - బజరా | 24 |
| 4. | 'ఉపయోగపడే' చదువు | - ఆమని | 33 |
| 5. | పోస్టర్ | - ? ? ? | 36 |
| 6. | చిన్నారి షెంగ్ | - సున్‌లీ | 37 |
| 7. | కొత్త చిగుళ్ళు | - టుంబ్రి | 49 |
| 8. | రెండు నాల్కలు | - వందన | 54 |
| 9. | బతుకు | - ఆర్. కె. | 56 |
| 10. | ప్రజల బిడ్డలు | - పి. రామకృష్ణారెడ్డి | 63 |
| 11. | నో ప్రాబ్లం! | - శ్రీను | 67 |
| 12. | రేపటి సూర్యుని కోసం | - పరిమళ | 69 |
| 13. | అక్షరాలు ఆయుధాలై భయపెడితే... | - తస్నీమ్ | 79 |
| 14. | అమ్మకు లేఖ | - మంచాల శ్రీనివాసరావు | 81 |
| 15. | పొక్కిలి | - చైతన్య ప్రకాశ్ | 90 |

# తగువులు

## సువర్ణముఖి

కన్నెత్తి సూరీడు దుక్కు చూస్తే కస్సుమని తుమ్మోత్తాది. మెరుగు పెట్టిన రోల్డ్‌గోల్డ్‌లా వుంది అతగాడి రూపు.

ముమ్మిరి శీతలం అవ్వటంచేతనో, కొండ క్రింది గ్రామాలు అవ్వటం చేతనో చలిమాత్రం వదల్లేదు.

గుంటలందరూ గడ్డిమంట చుట్టే వున్నారు. అదేటో ఆ ఎదవ జబ్బులు పేదోల్లకే వత్తాయి. జలుబు దగ్గర నుండి కేన్సర్ దాకా – మంట కాగుతున్న వాళ్లలో సివార్న కూకున్న కుర్రోడికి జలుబు.

అయితే జలుబు వున్నోలందరూ జలుబు చేసినట్టు కనబడతారా? కనబడరు. కాని ఆ కుర్రోడు మాత్రం... మంటితోనే ముక్కు తుడుసుకుంతాడు.

అంచేత ఆ కుర్రోడి బుగ్గలమీద ముక్కుచీముడు పెచ్చులు గట్టీసింది. ఆ పెచ్చులు గట్టీసిన ముక్కుచీముడు, ఇటు మంట కాంతి, అటు సూరినారాయణ మూర్తి కాంతి తగల్డం చేత, సిల్వర్ పెయింట్‌లాగ మెరుస్తంది.

ఆ కుర్రోడు పక్కనే కూకున్నోడు మేస్ట్రుగారబ్బాయి. ఆ కుర్రోడు చలి కోటేసుకొని మంట కాగుతున్నాడు. ఎంచక్కా వేడి వేడి “గారిలు” జేబులెల్లి తీసి తింటూ, మధ్య మధ్యలో పచ్చి మిరపకాయలు తీసి మంటలేస్తున్నాడు.

ఇందాకటి ముక్కుచీముడు కుర్రోడికి కోపమొచ్చింది. అసలే ఆడికి జలుబు, దానిమీద మిరపకాయ ఎగరు, దానికి తోడు సూరీడి లేత లేత కాంతి, ఇవన్నిటికీ ఆడు తట్టుకోలేక –

"ఏహే ... మిరపకాయలు పెదని వెయ్యరాదూ! మంట లేత్తావేలేస్" – అన్నాడు.

"నీకెందివోయ్... నా యిట్టం" అన్నాడు మేస్త్రు కొడుకు.

"మరొక్కపలి మిరపకాయేసి నావంతే పిలక బట్టుకొని ఎత్తెత్తను" – అన్నాడు. అని ముక్కు ఎగజీదాడు.

"ఏ... హ్వా.. 'జిరబడు' గారివ్వనేదని ఉడికి పోతన్నడు" అన్నాడు మేస్త్రు కొడుకు.

ఆ కుర్రోడికి ముక్కు కారటంచేత మిగతావాళ్ళంతా 'జిరబడు' అని ఉడికించుతారు.

ఏమన్నా 'మేస్త్రుగారబ్బాయ్ కదా' అని వూరుకుండే వాడే కాని...

పేరు బెట్టీసరికి వళ్ళు మండి... గూబకి బెత్తెడు జేసి ఒకటి లాగాడు. మేస్త్రు కొడుకు ఏడుసుకుంటూనే మరొకటి ఇచ్చుకున్నాడు.

మంట ఆరిపోతుంది. గుంటల తంటా రాజుకుంటోంది.

"ఏటిరా ఏటా తంటా!... పల్లకొండేస్" – గసిరీసాడు 'డెమాబుస్క్' మీటింగుల్ కూకున్న ఓ పెద్ద.

డెమాబుస్క్* మీటింగు కొనసాగుతుంది. ఆ మీటింగులో కూకున్నోలికి ఏమీ పన్లుండవు. తీరికా వుండదు. లేనిపోని ముచ్చట్లని మాట్లాడతారు. ముఖ్యంగా వూర్లో ఆడోల్ల గురించి మాటాడతారు. మధ్య మధ్యలో గొల్లుమని పిచ్చోల్లా నవ్వుతుంటారు. మళ్ళీ అలాగే ఎందుకో గొల్లున నవ్వారు.

సరిగ్గా అప్పుడే కొండకాసి పదేనుమంది సవర్లు చెక్కపేలు కావిళ్ళు పట్టుకొని వూర్లో అడుగుపెట్టారు. ఆరుగురు గబగబా ముందు నడచి వెళ్ళిపోతున్నారు పక్కవూర్లో అమ్మడానికి. మిగతా తొమ్మిదిమంది ఇక్కడే అమ్మాలనుకున్నారు.

"కరేపాకురేపాకుకరేపాకు" అనుకుంటూ 'హుస్సేనుపురం' రెళ్ళావిడి ఇవతల వీధిలోంచి అవతల వీధిలోకి నడిచింది.

డెమాబుస్క్ కబుర్లు కొంచెం గొంతు తగ్గించి సవరోల్ల మీదకి సాగాయి.

ఎదురుగా సాలలో ఒకావిడ పేడ తుడుస్తోంది. ఆవిడకి మొత్తం ఆ సాలతోని ఆరుసాలలు, ఇవన్నీ తుడిచి ఇంటికెల్తాది. అందులోకి ఆవిడ పాప తల్లి. ఈయమ్మ ఇంటికెళ్లేవరకు కొడుకు చిన్నపిల్లని ఆడిత్తాడు. ఈవిడ వెళ్ళనిచ్చి ఆడు బక్కల

---

* పాలకొండ అంచుల నుండి పార్తీపురం పక్కల దాకా ఎక్కడైనా, ఎవరైనా పనికిరాని మాటలాడినా, పనికిరాని మీటింగు పెట్టినా వాటిని 'డెమాబుస్క్' కబుర్లంటారు.

# ఫ్యూచర్

*బజరా*

'ఒక్క ఐదు రూపాయలున్నా ఇద్దవూ?' స్టీవెన్ స్పీల్‌బర్గ్ బ్రతిమలాడుతూ నన్ను అడిగేడు. 'నా దగ్గరా లేవేఁ' అన్నాను జేబులు తడుముకుంటూ. 'ప్లీజ్' అంటూ నన్ను ప్లీజ్ చేసేలా ముఖం పెట్టాడు. జేబులన్నీ తడుముకొని వున్న ఐదు రూపాయలూ ఇచ్చాను. 'వేగరం సర్దేయాలి సుమా?' అనబోయానో... అన్నానో...

"నేనదే చెప్పేది, వేగరం పక్కలు సర్దేసుకుంటే బాగుంటుంది, బద్దకమూ వదులుతుంది... లేఁ... టైమవుతోంది. బస్సు తప్పిపోతాం..." అంటూ లేపాడు మిత్రుడు మధు. కళ్ళు తెరిచేసరికి స్టీవెన్ స్పీల్‌బర్గ్ లేడు. ఐదు రూపాయల అప్పు ఇవ్వడమూ లేదు. నా లుంగీకి జేబులూ లేవు!

నవ్వుకున్నాను. ఆనందపడ్డాను. ఆశ్చర్యపడ్డాను. జీవితంలో స్టీవెన్ స్పీల్‌బర్గ్‌కి నా దగ్గర ఐదు రూపాయలు తీసుకొనే అవసరమొస్తుందో రాదోగాని, నేనాయనకు ఐదు రూపాయలు అప్పిచ్చే స్థితికి 'ఫ్యూచర్'లో చేరుకోగలనో లేదో గాని...

"ఏమిట్రా ముఖం అంత వెలిగి పోతోంది?' మధు అడిగేడు.

ఆశ్చర్యానందాల్ని అణుచుకోలేక కలని చెప్పేను.

వాడు నవ్వలేదు. పైగా తీక్షణంగా చూసాడు. ఆపైన 'నీకు గొప్ప ఫ్యూచర్‌ని గురించిన ఆలోచన వుంద'ని తేల్చేసాడు. "లేకపోతే అవార్డు... ఆస్కారు అవార్డు విన్నర్‌ను... ఆంధ్రా అవార్డ్ విన్నర్‌తో పోల్చి ఫ్యూచర్‌ని తలచుకోవడం వల్లే నీకీ కల వచ్చింది తప్పితే వేరే ఏం కాదు. అయినా "షిండ్లర్స్ లిస్టు', 'జురాసిక్ పార్క్'లతో స్పీల్‌బర్గ్ భవిష్యత్తు తేలిపోయింది. నీ భవిష్యత్తే...?!" అని ఫ్యూచర్‌ని గుర్తు చేసాడు.

ఎందుకో ఒక్కసారి నిస్సత్తువ ఆవరించింది. అలాగే కూర్చోబోయాను. మధు నాకా అవకాశమివ్వలేదు. బస్సు తప్పిపోతే ఫ్యూచర్‌లో మళ్ళీ బస్సు దొరుకుతుందో లేదో అన్నట్టుగా మాట్లాడేడు. ఫ్యూచర్ కంటే వాడికి భయపడే తొందరగానే బయలుదేరాను. రూమ్‌కు తాళం పెట్టి రోడ్డున పడ్డాం.

'మీ విజయనగరమే కాదు, ఓల్ ఇండియా ఇరుకైపోయింది. చూడ్రా. నే గతసారి వచ్చినప్పటికి ఇన్ని షాపులు లేవు. ఇన్ని కాంప్లెక్సులు లేవు. అలాంటి ఇరుకు సందుల్లో ఇంటికో బడ్డీ కొట్టులస్సలు లేవు. ఏమయినా ఇప్పుడు వ్యాపారాలే బాగున్నాయి. ఇది మనిషికో ఊరికో జిల్లాకో రాష్ట్రానికో వచ్చిన మార్పు కాదు. దేశ దేశాల్లో వచ్చిన మార్పు. అందుకే మన దేశంలో బెస్ట్ మోడల్ ఎవరంటే మన సీ.ఎమ్.గారే! మన దేశంలో బిజినెస్ చేసుకొమ్మని ఢంకా వేస్తున్నారు. అంతా ఫ్యూచర్...' మధుగాడు మరాగడని తెలుసు.

"ఎవరి ఫ్యూచర్... ఎవరికి ఫ్యూచర్?" అన్నాను.

ఇంతలో మధుకి తెలిసిన వ్యక్తి ఎవరో విష్ చేస్తూ మా దగ్గరికి వచ్చాడు. 'ఏం చేస్తున్నావ్?' నుండి 'ఫ్యూచర్ ఏమిటి?' అన్నంత వరకూ ఇద్దరూ వెళ్ళిపోయారు. నేనలానే నిలబడ్డాను.

రెండ్రోజులుగా అంటే ఈ మధుగాడొచ్చిన దగ్గర్నుంచి నాకూ ఫ్యూచర్‌ని గురించిన బెంగ పట్టుకోవడమే కాదు, మరింత ఎక్కువయింది. ఫ్యూచర్‌ని గురించి ఆలోచించకపోతే ఫ్యూచరే వుండదంటాడు వాడు. ఇప్పుడు కూడా వాళ్ళిద్దరూ ఫ్యూచర్ టెన్స్‌లో కంటే టెన్షన్‌లో పడ్డంతో నేనూ ఆకర్షింపబడిపోయాను.

"... ఈ కాలం ఉద్యోగాలు రావు. వచ్చినా జీతమెంత? ఈ రెండు మూడు వేలతోటి ఈడ్చలేం. అయినా దానికి లంచాలెంత? ఆ నలభయ్యో యాభయ్యో వేలు పెట్టి వ్యాపారం చేసుకుంటే సరి. గవర్నమెంటు ఫ్యూచర్‌ని ఎలక్షన్లని దృష్టిలో పెట్టుకొనే ఈ పోస్టులు ఇంతదాక తియ్యక ఇప్పుడు తీస్తోంది. తీసిన వాటితో మంత్రులూ అధికార్లు ఖజానా నింపుకుంటారు, పార్టీ ఫండులిస్తాడు... మరి నీ చిట్‌ఫండ్ కంపెనీ..."

"ఎత్తేసి పారిపోతేనో...?"

"వందమంది బతుకులు వల్లకాడయి పోయినా నీకు ఫ్యూచర్ ఉంటుంది" నవ్వుతూ అన్నాడు మధు.

"దాన్ని మా తమ్ముడు కొదిలేసి, రియల్ ఎస్టేట్సులోకి దిగాను. పెట్టుబడి ఇంకా వుంటే మరింత బాగుడ్ను..."

# కొత్త చిగుళ్ళు

*టుంబ్రి*

పున్నమి చంద్రుడు వెన్నెలను కుమ్మరిస్తూ ప్రకాశవంతంగా ఆకాశంలో చుక్కల మధ్య రారాజులా ఏ చింతలు లేనట్టు చిరునవ్వులు చిందిస్తూ వున్నాడు.

ఆ వీధిలోని లాగుల్లేని పిల్లలు, చొక్కాలు చిరిగిన పిల్లలు, ఆ రెండూ లేని పిల్లలు, చీమిడి ముక్కు పిల్లలు, చింపిరి జుట్టు పిల్లలు, మట్టి గొట్టుకపోయిన పిల్లలందరూ గుంపుగూడి అల్లరిచేస్తూ ఒక చోట నిలబడి వున్నారు. నాకు అందరూ సమానమే సుమా అన్నట్లు వారిమీద తన చల్లని వెన్నెలను ప్రసరిస్తున్నాడు చంద్రుడు. ఆ వెన్నెల్లో మట్టి గొట్టుకపోయిన ఆ పిల్లలు మెరిసిపోతూ వున్నారు. చంద్రుడికి ప్రతిబింబాలే మా కండ్లు అన్నట్లు కండ్లనిండా వెలుగులతో ఆ పిల్లలు వెలుగుతూ వున్నారు.

"అరే వెన్నెల ఆట ఆడుకుందాంరా" ఈరిగాడు.

"వెన్నెల ఆట అయితే నేనాడను" మల్లిగాడు.

"పోనీ దొంగాట ఆడుదామా" వెంకడు.

"దొంగాట నేనాడనోచ్" పుల్లిగాడు.

"జాగిల్లు మూగిల్లు ఆడుదామా" లచ్చిమి అందరికి నచ్చుతుందనే ఆశతో అంది.

"ఆ ఆటైతే నేనాడను" రావులమ్మ.

"కుంటుడాటైతే" ఇంక దీనికి తిరుగులేదన్న ధీమాతో నాగయ్య అన్నాడు.

"నాకు కాలునొప్పి వుంది" సైదమ్మ.

ఒక ఆట ఒకరు ఆడుదామంటె ఇంకొకరు ఆడనంటున్నారు. వాళ్ళందరూ ఒక అభిప్రాయానికి రాలేక అందరూ ఆడే ఆట గురించి ఆలోచించుకుంటున్నారు ఎవరికి వారే.

"ఏయ్ దళమాట ఆడుకుందామా" అడిగింది పద్మ.

ఆ మాట వినగానే "దళమాట ఆడుకుందామోచ్" అంటూ పిల్లలందరూ ఎగురుతూ అల్లరల్లరి చేస్తున్నారు. ఆ ఆట అందరికీ యిష్టమైంది.

బాగా ఉరికే పిల్లలను తొమ్మిది మందిని ఒక పక్కకు నిలబెట్టింది పద్మ. ఏ ఆట ఆడాలో తనే చెప్పింది కాబట్టి ఆ పిల్లలందరికి పెద్దగా వ్యవహరిస్తోంది.

"మేం తొమ్మిది మందిమి దళం అన్నమాట" అంది పద్మ మిగతా పిల్లలను వుద్దేశించి.

"మేం దళంల వుంటం. మేం దళంల వుంటం" అని పిల్లలందరూ గొడవ మొదలెట్టారు. నాలుగేండ్ల బక్కోడైతే ఏడుపే అందుకున్నడు.

"దళం మన వూరికి వచ్చినప్పుడు సూస్తలేరా. ఎంతమంది వుంటున్నరు దళంల" అడిగింది పద్మ.

"తొమ్మిదిమంది వున్నరు" పిల్లలన్నారు.

"మరి మనమందరం ఒక్క దళంల్నె వుంటె ఎట్ల?" పద్మ.

"మరి మేం ఏం జేయాలె" ఏడుపూ కోపం గల గొంతుతో సత్తిగాడు.

"మీరందరూ ఊరి జనం అన్నమాట" పద్మ.

"పదిమంది అయినా ఏంగాదు. నేను దళంల్నే వుంట" అని చీమిడిని షర్టుకు రాసుకుంటూ ఏడుపు ఎక్కువ చేసిండు బక్కోడు.

బక్కోడిని దళంలకు తీసుకున్నరు. మొత్తం పదిమంది గల దళం తయారైంది. కాని మిగతా పిల్లలకు చాలా అసంతృప్తిగా వుంది. ఎనిమిదేండ్ల ఊరిగానికి దళం కండ్లల్ల మెదిలింది. అన్నలు, అక్కలు కనిపించిన్రు. అన్నలు, అక్కలు గుర్తురాగానే వానికి ఇప్పుడే దళంల చేరాలనిపించింది. కాని ఇప్పటికే బక్కోడిని దళంలకు తీసుకున్నరు. ఇంక తనను తీసుకోరని వుండబట్టలేక–

"రేపు మేవేఁ దళంల వుంటం" అన్నడు.

"సరే" అని అందరూ ఒప్పుకున్నరు.

దళ కమాండర్‌గా పద్మనే వుంది. వాళ్ళ వూరికి వచ్చే దళంల దళ కమాండర్

# ప్రజల బిడ్డలు

## పి. రామకృష్ణారెడ్డి

ఆశన్న వాకిట్ల 'గడంచె' (మంచం)ల నడుం వాల్చిండు. ఊరు చీకటి దుప్పటి కప్పుకొని చాలాసేపైంది. ఆకాశంలో చుక్కలు వెలిగినయ్. అమాస చీకటి సంకెళ్ళను తెంచుకొని లోకానికి వెలుగునివ్వాలని ఆరాటపడ్తున్నడు ఆకాశంలో చంద్రుడు. ఊళ్ళో సడి–సప్పుడు లేదు... ఎక్కడో కుక్కలు అరుస్తున్నట్టున్నయ్. అంతగొడ్తె టైం అంతకల్సి తొమ్మిది దాటొచ్చు. ఆశన్న అణిచివేత వర్గానికి చెందినోడు. కష్టజీవి – కపటమెరుగని మనిషి. అందరూ అలానే వుండులనుకొంటాడు... భార్య, బిడ్డలు నిద్రలోకి జారుకున్నట్టున్నరు... 'గుడిసె' నుంచి సన్నగా గురక విన్పిస్తోంది. ఆశన్నకు మటుకు నిద్ర రావడం లేదు. ఎవో ఆలోచన్లు? చుట్టు ముసిరినయ్. ఏమిటా ఆలోచన్లు? తన బతుకియా! భవిష్యత్తియా!! – ఏమిటి – అవి, ఏవీ కావు. పొద్దున జరిగిన 'దర్బార్ విషయాలు'– ఒక్కొక్కటి కళ్ళల్లో రీళ్ళలా కదులుతున్నయ్...

✠ ✠ ✠

'చూడండి. మీ వూరి ప్రజలందరికి కల్పి యీ మీటింగ్ పెట్టినమ్. (పేరు చెప్పలే!) గద్దముక్కు, నల్లటి ఆకారమున్న ఓ ఆరడుగుల మనిషి – తను 'పలాన' అని పరిచయం చేస్కొన్నడు. ఇగ పట్టాలెక్కిన రైలుబండి తీరున మాట్లాడ్డం మొదలుపెట్టిండు. "మీ సమస్యలెందో చెప్పండి – అసలు సమస్యల్లేనిది ఎక్కడండి? అంతటవున్నయ్. అయినా ప్రభుత్వం ఒక్కతే యేం చేస్తుందండి. శాయశక్తుల

ప్రయత్నిస్తునే వుంది. "ఎవరో వస్తారని - ఏదో చేస్తారని" ఎదురు చూసుడెందుకండి!... అది బుజ్జగింపో - మందలింపో అర్థం కాలే-

'సమస్యలు - ప్రభుత్వం' అంటాండ్లు! గా ఓట్లప్పుడు తప్ప ప్రభుత్వానికి, వాళ్ళ నాయకులకు మాతో యేం పని? మా బాధలు ఎవరితో చెప్పుకోము - చెట్టుతోనా?... పుట్టతోనా? జనం గుండెలు ఆ క్షణం మౌనంగా ప్రశ్నించినయ్. ఆ నల్లాయన మటుకు చెప్పుకుంటుపోతూ వున్నడు.

'మార్క్సిజం' (అట్లనే అన్నడు)... నేనూ చదివాను. ఏముందండి దాన్లో? వొట్టి చెత్త. దాన్ని మార్గదర్శకం చేస్కొని - తుపాకులు మోస్తు అడవుల వెంట తిరిగి వీళ్ళేదో సాధిస్తరట!- ఆ!- నిజమే ప్రజా సమస్యలుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురండి... మొన్న రామారావుగారు ఎమన్నరు?... మిగులు భూములుంటే చూపమన్నరు. వెంటనే పంచుతమనలేదా!...

ఆశన్నకు లోపల మండుకొస్తాంది. అంటే - మనం చెపితేగాని - ప్రభుత్వానికి తెలియదన్నమాట మిగులు భూమి ఎంత వుందొ! 'పంచాయితి' అరుగు క్రింద జనం - అరుగుమీద రెండు కుర్చీలు. ఓదాన్లో ఆ వూరి సర్పంచి, మరోదాన్లో యీ నల్లమనిషి - అసలు వచ్చేదాక మీటింగన్న విషయం తెల్వదెవరికీ. ఈ డీయస్పీ వొచ్చి సర్పంచితో "వూళ్ళె మీటింగ"ని చెప్పిండట. సర్పంచి పరుగు పరుగున సుంకర్లను వూరిమీదికి పంపడమే కాక స్వయంగా - పొలం పన్లకు, కూలినాలికెల్లె జనాన్ని పంచాయితి వద్ద పోగు జేసిండు. 'అవతల పన్లకు - యాలైందని' జనం విసుక్కుంటు అరుగుముందు మునిగాళ్ళ మీద నిలబడ్డరు. ముల్లమీద కూసున్నట్టు కుసున్నరు. 'ఆఫీసు' చుట్టూ ఐదారుగురు 'స్టెన్‌గన్లు' కాబోలు మోస్తు అటుఇటు తిరుగుతాండ్లు.

నల్లమనిషి గొంతు అంతకంతకు పెద్దదవుతోంది. నాకు తెల్సు!... షెల్టర్ ఇచ్చేవాళ్ళు, అన్నాలు పెట్టేవాళ్ళు... మీ మధ్యన్నే యిక్కన్నే వున్నరు. కాని మంచిది కాదు - అంటు కొద్దిగా తగ్గాడు. ప్రజలకు క్రమంగా డీ. యస్పి. మాటల ధోరణి అర్థం కాసాగింది. 'అన్నల్ని' ఆడిపోస్కొవడం తప్ప వీళ్ళకేం పని!- పాలకు, నీళ్ళకు తేడా వీళ్ళు చెప్పాలా?... అదోటి... యిదోటి అరగంట పైన్నె మాట్లడిండు. హింసా... తుపాకులు... మందుపాతరులు... కిడ్నాప్‌లు - అవే ప్రస్తుత ప్రజాసమస్యలు!... కొద్దిగా కుర్చీలో ముందుకు కదిలి - "మీరు ఎవరైనా మాట్లడితే మాట్లడొచ్చండి! విషయం ఏదైనా పరువాలేదు" అన్నడు. ఇగ అప్పటిదాక "గుమ్మ"

# అమ్మకు లేఖ

## మంచాల శ్రీనివాసరావు

జన్మనిచ్చిన అమ్మకు –

ఇక్కడ నేను క్షేమమేనని చెప్పలేను. నీకు జబ్బు చేసిందనీ, మంచంలో నుండి లేవలేకపోతున్నావనీ తెలిసింది. అయినా నిన్ను చూడలేని నిస్సహాయతలో వున్నాను. నా అభ్యున్నతి కోసం నీ జీవితాన్ని క్రొవ్వొత్తిలా కరిగించావు. నలభై సంవత్సరాల వయస్సులోనే అరవై సంవత్సరాల వృద్ధాప్యాన్ని చవిచూస్తున్నావు. నిజంగా నిన్ను చూడాలని నా మనసెంత తహతహలాడుతుందో నీకు ఎలా చెప్పగలనమ్మా... ఈ 'ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వం' నా తలకు ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించిందమ్మా... అందుకే నిన్ను చూడలేకపోతున్నాను. నేనంటే నీకిప్పటికీ విపరీతమైన కోపమేనా, నువ్వు చెప్పినట్టు వినలేదనేగా నా మీద అంత కోపం. నువ్వు ఒక్కసారి స్వతంత్రంగా ఆలోచించమ్మా... నా నిర్ణయంలో తప్పేమయినా వుందేమో. బ్యాంక్ క్లర్కుగా ఉద్యోగం వచ్చినప్పుడు నువ్వెంతగా ఆనందించావో నేను గుర్తించకపోలేదు. నీ కష్టాలన్నీ తీరిపోయాయని, నన్ను ఓ ఇంటివాడిని చేయాలని, ఇంకా... ఇంకా... ఎన్నో ఆశల సౌధాలు నిర్మించుకుంటే, నేను నీ ఆశాసౌధాలన్నిటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి, ఇలా ఉద్యమంలోకి వెళతానని నీవు కలలోనయినా ఊహించి వుండవు. మన ఊరిలో వాళ్ళందరూ నన్ను పిచ్చివాడు అన్నారటగా.

"హాయిగా బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చింది. ఎవరైనా యాభైవేలకు తక్కువ

కట్నం ఇవ్వరు. పెళ్ళి చేసుకుని సుఖంగా జీవించక, వాడికెందుకు ఆ ఉద్యమం గురించి..." ఇవేకదమ్మా పాపం ఆ సగటు మనుషుల మాటలు. వారికి తెలియదు, వారి జీవితాలు ఎప్పటికీ ఎందుకలాగే వుంటాయో... తెలిస్తే వారలా స్తబ్దంగా జీవించలేరు. నాతోపాటే ఎంతోమంది విద్యావంతులు, నిరుద్యోగులుగా రోడ్ల వెంట తిరుగుతూ, ఆత్మహత్యలు చేసుకుంటుంటే... నాకు మాత్రమే ఉద్యోగం వచ్చిందని అమితానందం పొందుతూ, నా జీవితాన్ని సుఖప్రదం చేసుకోవటం కంటే కుత్సిత స్వభావం ఇంకేం ఉందమ్మా?...

ఒకప్పుడు ఈ సమాజ స్వభావం తెలియని సమయంలో నీవంటే అసహ్యం కలిగిన మాట వాస్తవమే. ఆనాడు మన ఊరిలోని వాళ్ళలో ఒక్కరూ నన్ను అవహేళన చేయనివారు లేరు.

"అరె! మీ నాన్న ఉన్నాడా?" అనడిగేవారు.

నేను చనిపోయాడని చెబితే "మరి, మీ అమ్మ బొట్టు, పూలు ఎందుకు పెట్టుకుంటుంది"? అనేవారు పెదవుల మధ్య మందహాసం చేస్తూ.

"చనిపోయాడంటే... అమ్మను ఒదిలేసాడు."

"మీ అమ్మ చాలా మంచిది కదరా... ఎందుకు వదిలేసినట్టు" అవతలివాడు తనేదో గొప్ప విజయం సాధించినట్టు భావించేవాడు. నేనిక ఏమీ మాట్లాడలేక కళ్ళవెంట వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ నిస్పృహతో ఊరి బయట కోనేరు దగ్గరకు వెళ్ళి ఏడ్చేవాడిని. ఎప్పటికోకానీ మనస్సంతా తేలికయినట్టు అనిపించేది కాదు. అప్పుడు మాత్రం నీవంటే ఎంతో అసహ్యం వేసేదమ్మా... నా క్లాస్‌మేట్స్ మాటలు నా హృదయాన్ని ముక్కలు చేసేవి.

"మీ ఇంటికి అప్పుడప్పుడు వచ్చే మగవాళ్ళు నీకేమవుతారురా?"

నా మౌనం వారినింకా రెచ్చగొట్టేది. ఇంటర్మీడియేట్ చదివేటప్పుడు నీకు గుర్తుందా అమ్మా! చిన్నపరెడ్డి వాళ్ళమ్మాయి నాకు రాసిన ప్రేమలేఖ ఆయనకు తెలిసినప్పుడు ఏమన్నాడో నీకు తెలుసామ్మా!

"ఒరేయ్ దొంగ లం... కొడకా! మీ అమ్మ ఊరు మీద పడి మగవాళ్ళను నాశనం చేసి ఎన్నో కుటుంబాలను కూల్చుతుంది. నీవేమో మా అమ్మాయిల మీద కన్నేసి వాళ్ళనెందుకు పెళ్ళిళ్ళు కాకుండా నాశనం చేస్తావ్. మీలాంటి నీతి తప్పిన వారిని ఊరిలో కూడా ఉంచకూడదు" – ఆ రాత్రి నేను ఎంతగా క్షోభించానో నీకేం తెలుసమ్మా.

# పొక్కిలి

## చైతన్య ప్రకాశ్

చిన్ననాటి నుండి అనేక కష్టాల్ని రుచి చూసిన బాలయ్య సామూహిక సుఖాలకోసం ఉద్యమోన్ముఖ పోరాటం అనివార్యమంటాడు. పొద్దంతా కష్టపడి రాత్రిళ్ళు ఇతరులకు చెపుతూ, తనూ చదువుకుంటూ, ఇతరుల్నుంచి తెల్సుకుంటూ ప్రజాజీవనంతో మమేకమై కవ్విస్తున్న జీవితాన్ని చూపి ఉత్తేజపరుస్తాడు. చదివింది కొద్దిపాటే అయినా అనుభవాల్తో పుస్తక అధ్యయనంతో ఆచరణతో నేర్చుకున్నది చాలా ఎక్కువ. తాను ఊరు పట్టున నిల్చున్న నుంచి పెత్తందారి అజమాయిషీలు తక్కువయ్యాయి. భూస్వామ్య పెత్తనాన్కి కాలం చెల్లింది. ప్రజలకు పరిశీలన సత్తా పెరిగింది. కూలీల ఐక్యతే గీటురాయిగా చెల్లుతూ ప్రేరణాత్మకమైన గ్రామంగా మలచటానికి మొదట తన మేధనంతా వినియోగించాడు. ఉద్యోగాల కోసం బస్తీల్లోకెళ్ళి ఓటమి పాలై ఇంటికి తిరిగొచ్చిన నిరుద్యోగ అగ్రశ్రేణి విద్యావంతులు కూడ ఆయన ప్రభావంలో పడక తప్పలేదు. ఆయన్నుంచి నేర్చుకున్న తరవాత వాళ్ళకు జీవితమే నిజమైన గురువని తెల్సిపోయింది.

ఇప్పుడు ఎవరికి వారే సాటి.

బ్రతుకడం కోసం నానా బండ చాకిరీ చేయడం ఎట్లా? ఎంతెంతో పెద్ద చదువులు చదివి పైరవీలు పట్టి ఉద్యోగాల కోసం ఎన్నెన్ని హైరానాలు పడాలి? చివరి చెమటదుపుకోక తప్పని, పోరాడక విధిలేని స్థితిలో ఇంటికి చేరి ప్రజలకు బాసటై బాలయ్యకు అన్నిట బలాన్నిచ్చే బలరాములు, మల్లేశం, రాజంలకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+19**

* * *